

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## కండలేరులో 45.392 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, ఏప్రిల్28ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయం నాటికి జలాశయంలో 45.392 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 340 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 420 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## దివ్యాంగులకు ఎంపి వేమిరెడ్డి ఆసరా

- మరో ఆరుగురికి ట్రై సైకిళ్ల అందజేత




**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లావ్యాప్తంగా వందలాదిమంది దివ్యాంగులను ఆదుకుంటున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరో 6 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందించి ఆదుకున్నారు. సోమవారం నెల్లూరులోని ఆయన నివాసంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేశారు. నడవలేక అవస్థలు పడే ఏ ఒక్క దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందకుండా ఉండకూడదన్నది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లక్ష్యం. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కావలి నియోజకవర్గాల వ్యాప్తంగా ట్రై సైకిళ్ల అందిస్తున్నారు. అనివార్య కారణాలతో ట్రై సైకిళ్ళు ఆందుకోలేకపోయిన కావలి పట్టణంలోని బుడంగుంట అనంతసాగరం మండలం కామిరెడ్డిపాడు, సోమశిల, సంగం మండలం తరుణవాయి గ్రామాలకు చెందిన 6 మంది దివ్యాంగులు నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు అందుకున్నారు. ట్రై సైకిళ్ళు అందుకున్న దివ్యాంగులు ఎంపి వేమిరెడ్డి దాతృత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో విద్యుత్ శాఖకు సంబంధించిన ఎక్స్‌టెన్షన్ త్వరితగతిన పూర్తి చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న కార్యాలయంలో సోమవారం ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులతో విద్యుత్ సంబంధిత పనుల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని మైపాడు రోడ్డు విస్తరణ పనులకు పాత విద్యుత్ స్తంభాలు ఆటంకంగా ఉన్నాయని, వాటిని తొలగించి కొత్త స్తంభాలు వేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. నుడా నుంచి వచ్చే నిధులతో స్తంభాల మార్పిడి పనులకు సంబంధించి పనుల బిల్లులు చెల్లించడంతో పాటు పాత బకాయిలు ఉంటే వాటిని కూడా చెల్లించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. కొరుటూరు సబ్‌స్టేషన్‌లో ఖాళీగా ఉద్యోగ నియామకాలను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పంచేడు, కుడితిపాలెం వద్ద 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను గురించి ఈ సందర్భంగా ఆమె విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులతో పాటు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు వీరేంద్రనాయుడు, కళ్యాణ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## "మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోండి - కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "మనమిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా మున్సిపల్ సేవలను సులభతరంగా అందుకోవచ్చని, యాప్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాల లబ్ధిదారులకు వివిధ కారణాలతో బ్యాంకుల నుంచి రుణాలు అందలేదని, వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఇంకా పూర్తికాని నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. పురమిత్ర యాప్ ద్వారా స్థానిక సమస్యలను అప్లోడ్ చేసి సంబంధిత విభాగం ద్వారా సమస్యలకు పరిష్కారం పొందగలరని కమిషనర్ తెలిపారు. ప్రజలంతా తమ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని, కేవలం ఫోన్ ద్వారానే మున్సిపల్ సేవలను, సమస్యలకు పరిష్కారాలను పొందవచ్చని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు.ఇంజనీరింగ్ విభాగానికి సంభందించి రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణం, సివిల్ వర్కులు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను అందుకున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-5, హౌసింగ్-25, టౌన్ ప్లానింగ్-4, రెవెన్యూ-3, పబ్లిక్ హెల్త్-1, ఆప్కాస్-9, అకౌంట్ సెక్షన్-3, అడ్మినిస్ట్రేషన్-3, మొత్తం 53 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా మెట్టుకూరు ధనుంజయ రెడ్డి



**రాపూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా ఆత్మకూరు నియోజకవర్గం, అనంతసాగరం మండలం,లింగంగుంటకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని నియమిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం రాష్టంలోని పది జిల్లాలకు సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌లను ప్రకటించగా నెల్లూరు జిల్లాకు సంబందించి గతంలో సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌గా పనిచేసిన మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని తిరిగి ఛైర్మన్‌గా నియమించారు. ధనుంజయ రెడ్డి గతంలో 2013 నుండి 2019 వరకు జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్‌గా విధులు నిర్వహించారు. ఆయన పదవీ కాలంలో సెంట్రల్ బ్యాంకులో పలు సంస్కరణలు చేసి సెంట్రల్ బ్యాంకు సేవలు ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ధనుంజయ రెడ్డికి వెంకటగిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అనుచరవర్గం వుంది. దీంతో పాటు ఆత్మకూరులోను రాజకీయాలలో రాణిస్తున్నారు. సేవా కార్యక్రమాలలో విస్తృతంగా ధనుంజయ రెడ్డి సేవలు ధనుంజయ రెడ్డి రాజకీయ రంగంలోనే కాక అనేక సేవా కార్యమాలను చేపట్టారు. రాపూరు మండలంలో అనేక గ్రామాలలో ఆయన తాగునీటి ఆర్ఓ ఫ్లాంట్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు మంచి నీటి సరఫరా చేస్తున్నారు. దీంతో పాటు అనేక మందికి అయన అనేక విధాల అర్థిక సాయం అందించడంతో పాటు, దేవాలయాల నిర్మాణాలకు కూడా సోంత నిధులు అందిస్తూ ప్రజల మన్ననలు పోందారు.

**రాపూరులో అంబరాన్నంటిన సంబరాలు** మెట్టుకూరు ధనుంజయ రెడ్డికి జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ పదవి ఇస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడంతో సోమవారం రాత్రి రాపూరులో టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మెట్టుకూరు అభిమానులు,చెన్ను అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి,స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు.

## మన్నేటికోట సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్





**ఉలవపాడు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే చుట్టు పక్కల గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. ఇది కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో 4 సబ్ స్టేషన్‌కు అనుమతులు లభించాయని వాటిలో మొదటి విడతగా ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మిగిలిన 3 సబ్ స్టేషన్‌లో కూడా త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మన్నేటికోట ప్రాంతంలో ఎక్కువ రైతులు మామిడి, సపోటా తోటల పైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికిగతంలో విద్యుత్ లోల్టేజి సమస్యతో బాధపడుతున్నారని ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి ఇంటూరినాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఒంగోలు కట్టా వెంకటేశ్వర్లు, కందుకూరు నియోజకవర్గం డివిజన్ ఇంజనీర్ నాగేశ్వరరావు ఉలవపాడు మండల టీడీపీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, స్థానిక నాయకులు నాళం గోవిందమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిమ్మిరి వెంకటేశ్వర్లు, వీరగంధం సత్యనారాయణ, చిమ్మిరి మోహన్‌రావు, గోత్తుల పున్నయ్య, వెంకటేశ్వర్లు, మందాడి రామారావు, బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు, వెంకట సుబ్బయ్య, మద్దసాని మహేంద్ర, సుదర్శి శ్రీనివాసులు, అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, బొడ్డు ప్రసాద్, సన్నిబోయిన ప్రభావతి, దార్ల యలమందమ్మ, అమ్మనబ్రోలురమేష,నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు,వడ్డెళ్ళరవిచంద్ర,బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, అల్లం వెంకటేశ్వర్లు, పొడపాటి మమేష్, ఉలవపాడు మండలం అన్ని గ్రామపార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి సిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** జిల్లా, మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేసిర ఆష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మకూరు పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. సోమవారం ఆత్మకూరు మున్సిపల్‌కార్యాలయంలో అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధమికంగా అందిన సమాచారంమేరకు మే1వ తేదీన ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఆత్మకూరు లో సిఎం పర్యటిస్తారన్నారు. ఆత్మకూరు బిసి బాలికల గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకొని అక్కడి నుంచి నేరుగా 8కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంఎస్ఎంఇ పార్కుకు సిఎం చేరుకుంటారని అక్కడ పైలాన్ ఆవిష్కరణ అనంతరం బస్సులో ఎంఎస్ఎంఇ పార్కును సందర్శిస్తారన్నారు. అక్కడి నుండి నెల్లూరుపాళెం సమీపంలోని గిరిజన కాలనీ కానీ బిసికాలనీకి కానీ చేరుకొని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి పెన్షన్లు సిఎం అందిస్తారన్నారు. ఆ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తరపున ఆలోచన చేస్తారన్నారు. కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని నారంపేట ఎంఎస్ఎంఇ పార్క్ నుంచి పెన్షన్లు పంపిణీ చేసే కాలనీకి మధ్యలో ఎక్కడైనా భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తుంటే వారితో సిఎం నేరుగా మాట్లాడతారని వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి మరింత మెరుగైన సంక్షేమం అందించేందుకు కృషి చేస్తారన్నారు. అనంతరం ఆత్మకూరు జిల్లా స్థాయి ఆసుపత్రిని సిఎం సందర్శించి రోగులతో మాట్లాడతారన్నారు. ప్రస్తుతం ఉన్న వంద పడకల ఆసుపత్రిని 150పడకలకు పెంచుతూ గతంలో ఉత్తుర్వులు ఇవ్వగా నేడు సిఎం అదనపు భవన నిర్మాణానికి 16కోట్లు మంజూరు చేస్తూ ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదిక సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఒ కు సూచించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం సమీపంలోఎంపిక చేసిన ప్రవేట్ లే ఔట్ స్థలంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సిఎం పాల్గొంటారన్నారు.చివరిగా బిసి రెసిడెన్షియల్ కళాశాల భోజనశాల సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై పార్టీ బలోపేతానికి కార్యకర్తల సలహాలు, సూచనలు తీసుకుంటారన్నారు. సుమారు 300మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం సమీపంలోని హెలిపాడ్‌కు చేరుకొని విజయవాడకు చేసుకుంటారని మంత్రి చెప్పారు. సిఎం హెలప్యాడ్‌కు చేరుకున్నప్పటి నుంచి పర్యటన ముగిసేంతవరకు పరిశ్రమలు, ఎంఎస్ఎంఇ శాఖల మంత్రులు జిల్లాకు చెందిన మంత్రి నారాయణ, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు సిఎం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సిఎం పర్యటించే ఆంజనేయస్వామి గుడి నుంచి రవితేజ కళ్యాణ మండపం వరకు రోడ్డును పూర్తిగా మూసివేస్తామన్నారు. ప్రజా వేదిక వద్దకు చేరుకునేవారు ఆత్మకూరు టౌన్‌లో నుంచి రవితేజ కళ్యాణమండపం పక్కన ఉన్న రోడ్డు ద్వారా చేరుకోవాలన్నారు. అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసుకొని ఉండాలన్నారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి ఆనం సూచించారు. సోమశిల హైలెవల్ కెనాల్, సోమశిల ఆఫ్రాన్ ఇతర మరమ్మత్తు పనులు , సోమేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి పనుల గురించి ఇరిగేషన్ అధికారులు , సంగం బ్యారేజ్ నుంచి నేషనల్ హైవేకి కనెక్టివిటీ కోసం ఆర్అండ్‌బి అధికారులు, విక్రమ సింహపురి ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు విక్రమ సింహపురి యూనివర్శిటీ అధికారులు, నెల్లూరుపాళెం వద్ద నగరవనం ఏర్పాటు కు అటవీశాఖ, పది ఎకరాల్లో క్రీడా వికాసం కేంద్రం ఏర్పాటుకు ఎపి స్పోర్ట్స్ అథార్టి అధికారులు, స్టేట్ హైవేని ఎన్‌హెచ్ఐవిగా మార్చేందుకు నేషనల్ హైవే అధికారులు నివేదికలు సిద్ధం చేసుకొని ఈనెల 30వ తేదీలోగా తనకు అందజేయాలని మంత్రి ఆదేశించారు.

❖ అనంతరం మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 50ఎంఎస్ఎం ఇ పార్కులను ముఖ్యమంత్రి ఆత్మకూరు నుంచే ప్రారంభిస్తారని, ఆత్మకూరు ఎంఎస్ఎంఇ పార్కు వద్ద అనేక పరిశ్రమలు ఏర్పాటవుతాయన్నారు. ఇప్పటికే నారంపేట ఎంఎస్ఎంఇ పార్క్ వద్ద విద్యుత్ లైన్, రోడ్లు మొదలైన పనులు పూర్తిచేసినట్లు చెప్పారు. నీటి సరఫరా కోసం కూడాచర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఇ పార్కులను ఆత్మకూరు నుంచి ప్రారంభించడం ఈ ప్రాంత ప్రాధాన్యత అర్థమవుతుందన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ పిడుగురాళ్ళవరకు పనులు పూర్తయ్యాయని, మన జిల్లాకు సంబంధించి మూడు గ్రామాల్లో భూసేకరణ సమస్య అనడంతో కలెక్టర్ రైతులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ పావని, మున్సిపల్‌కమీషనర్ గంగాప్రసాద్, ఆర్అండ్‌బి ఎస్ఇ గంగాధర్, హౌసింగ్ పిడి వేణ/గోపాల్, డిఆర్‌డిఎ పిడి నాగరాజుకుమారి , తెలుగుగంగ ఎస్ఇ రాధాకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ హుసేన్ సాహెబ్, డిఎంఅండ్‌హెచ్ఒ సుజాత, ఆత్మకూరు ఆసుపత్రి సూపర్నెంట్ శేషారత్నం, మెప్మా పిడి రాధాకృష్ణారెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం మారుతిప్రసాద్, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 455 అర్జీలు
- జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, మానవత్వంతో కూడిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.

**- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 455 అర్జీలు** సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మ్నొత్త 455 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 194, పోలీస్ శాఖ కు 63, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 43, పంచాయతీరాజ్ శాఖకు 31 అర్జీలు అందాయి.

**- పదవ తరగతి పరీక్షల్లో కె జి బి వి విద్యార్థినులు భళా** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన జిల్లాలోని కె జి బి వి ల విద్యార్థినులకు జాయింట్ కలెక్టర్ మెమెంటోలను అందజేశారు. 573 మార్కులు సాధించిన వలేటివారిపాలెం కేజీబివి విద్యార్థిని జి. వైష్ణవి, 569 మార్కులు సాధించిన లింగసముద్రం కేజీబివి విద్యార్థిని యం. అమృత ప్రియ, 567 మార్కులు సాధించిన కలిగిరి కేజీబివి విద్యార్థిని పి. మహిమ లకు మెమెంటో లు అందజేశారు.

**- సంతోషంతో భోంచేస్తున్న అర్జీదారులు..** సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేసింది. మండేఎండలకు చల్లని మంచినీరు కోసం చూసే అర్జీదారులకు చక్కటి రుచికరమైన భోజనం పెడుతుండటంతో తమ కళ్ళతోనే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కర్, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, ఏ పి యం ఐ పి పిడి శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్, డి ఇ ఓ బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిఒ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రిజిష్టార్ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు



**బుచ్చి ఏప్రిల్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో అద్దె భవనంలో అనేక సంవత్సరాల నుండి ఉంటున్న రిజిష్టార్ ఆఫీస్‌కి ఎట్టి కేలకు నూతన భవనం మంజూరు అయినట్లు మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, టిడిపినాయకులు మోర్ల మురళీ తెలిపారు.గతంలో శిదిలమై పోయిన భవనాన్ని పూర్తి స్దాయిలో తీసి వేసి అక్కడ నూతన భవనం నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శిదిలమైపోయిన భవనం స్దానంలో 40 అంకణాల స్దలంపైన ఉందని వారు తెలియజేశారు. రిజిష్టార్ నూతన భవనం నిర్మాణం చేస్తే రిజిష్టార్ ఆఫీస్‌కి పూర్వ వైభవం వస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## సత్పురుష సమాగం కరపత్రాలు ఆవిష్కరణ



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో భగవాన్ సత్యానంద మహర్షుల వారి అధిష్టాన మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా 150 మందికి పైగా పీఠాధిపతులు, మఠాధిపతులు, పండితులు హాజరవుతున్నారని ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరితీర్థస్వామి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆశ్రమ ప్రాంగణంలో సత్పురుష సమాగం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల 2,3,4 తేదీల్లో ఆశ్రమ ప్రాంగణంలో ఈ సత్పురుష సమాగం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు పాల్గొని మహాత్ములు, పాఠాధిపతులు, మఠాధిపతులు అందించే సలహాలు, సూచనలను తీసుకుని సత్యానందుల అనుగ్రహాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థస్వామి, శ్రీ రామకృష్ణ పరమ హంస, మురళీకృష్ణ, పరమేశ్వరి మాతాజీ, ఆశ్రమ కార్యదర్శి పి. నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఎంవోయూ ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం గీతాంజలి ఇన్‌స్టిట్యూట్, వీక్షా టెక్ సొల్యూషన్‌తో అవగాహన ఒప్పంద కార్యక్రమాన్ని కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతున్న ఈ ఒప్పందం ద్వారా కళాశాలలోని విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్‌నెల్‌షిప్‌లు, వర్క్‌షాప్‌లు, గెస్ట్ లెక్చరర్స్, ఇతర విద్యాసంబంధిత కార్యకలాపాల్లో భాగస్వామ్యం కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో అనుభవం గల నిపుణులచే శిక్షణలు అందించడం ద్వారా విద్యార్థులు తగిన మేర ప్రాక్టికల్ విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ప్లేస్‌మెంట్స్ అవకాశాలను మెరుగు పరచుకోవడమే ఈ ఒప్పందం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ ఒప్పంద చర్య ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందేందుకు వారి కెరియర్ అభివృద్ధికి ఇది మంచి వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి టి. రవికుమార్, వీక్షా టెక్ సొల్యూషన్ ప్రతినిధి ఎం. ఉమా మహేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## పేటేటి రాజారావుపై తగు చర్యలు తీసుకోవాలి

**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులో నివశిస్తున్న పేటేటి రాజారావు , గంజాం రాజేశ్వరి తదితరులు తనను ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని, వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్. అరుణ సోమవారం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు



ఆమె సోమవారం మాట్లాడుతూ పేటేటి రాజారావు, గంజాం రాజేశ్వరి, కె. మురళీరెడ్డి, జి. రాజ్యలక్ష్మి తదితరులు తనను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తప్పుడు సాక్ష్యాలను సృష్టించే విధంగా వీరు ప్రయత్నిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పోలీసులను కోరారు.

## ఉచిత విద్యను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గుర్తింపు పొందిన అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు 1వ తరగతిలో విద్యాహక్కు చట్ట ప్రకారం ఉచిత ప్రవేశాన్ని ఇవ్వాలని ఎంఈవో రహీమ్ తెలిపారు. స్థానిక మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశానికి అర్హులు ఉన్నారు. ఈ మేరకు అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ సమీపంలో ఉన్న గ్రామ సచివాలయంలో గానీ, మీ సేవ కేంద్రంలో గానీ, మండల విద్యాశాఖకేంద్రంలో గానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాహక్కు నిబంధనలు 2010 ప్రకారం విద్యా హక్కు చట్టం 2009లో ప్రకారం 20 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల వారికి రిజర్వు చేయడం జరిగిందన్నారు. మిగతా సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 18004258599ను సంప్రదించవచ్చన్నారు.

## శ్రీ సత్యానంద మహర్షుల వారి అధిష్టాన మందిర ప్రారంభోత్సవం

### - మహాత్ముల రాకతో తరించనున్న సత్యానంద ఆశ్రమం



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న భగవాన్ శ్రీ సత్యానంద మహర్షుల వారి అధిష్టాన మందిర ప్రారంభోత్సవం మే నెల 1వ తేది వేద మూర్తులైన బ్రాహ్మణులచే వైదిక యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించడం జరుగు తుందని శ్రీహరి తీర్థస్వామీజీ అన్నారు. స్థానిక సత్యానంద ఆశ్రమంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆశ్రమ ప్రాంగణంలో ఏప్రిల్ 30వ తేది నుంచి మే 1,2,3 తేదీల్లో మహాత్ముల సత్పురుష సమాగం నిర్వహించడం జరుగుతుందన్నారు. 1934 సంవత్సరంలో భగవాన్ రమణ మహర్షి ఆదేశానుసారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఇనమడుగు గ్రామంలో సత్యానంద మహర్షుల వారు ఈ ఆశ్రమాన్ని స్థాపించడం జరిగిందన్నారు. 12 సంవత్సరాల పాటు అఖండ తపస్సు చేసి శ్రీ భగవద్గీతామృత తరంగిణి అనే గ్రంథాన్ని రచించారన్నారు. అటు పిమ్మట శ్రీ భగవద్గీతామృతాన్ని భారతదేశమంతా ప్రచారం చేసి ప్రజల్లో నైతిక విలువలు పెంచేలా ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. వేలాది మంది శిష్యులు ఆయన దగ్గర చేసి పేరు ప్రఖ్యాతలు కూడా పొందారన్నారు. ఆ మహనీయుడు దేవీ నవరాత్రుల్లో 1996వ సంవత్సరంలో భౌతికకాయాన్ని వీడి అనంత పరమాత్మ నందు లీనమయ్యారన్నారు. ఆ మహనీయుని భౌతికకాయాన్ని ఒక పురాతన మందిరం నందు సమాధి చేయడం జరిగిందన్నారు. అది శిథిలమైనందున పూజ్యశ్రీ బ్రహ్మనంద తీర్థస్వామి ఆశీస్సులతో నూతన అధిష్టాన మందిరాన్ని నిర్మించాలని సంకల్పించడం జరిగిందన్నారు. ఈ మేరకు 2019 సంవత్సరంలో ప్రారంభమైన నిర్మాణం 2025 మే 1వ తేది ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శంకర భగవానిని జయంతి సందర్భంగా ఈ అదిష్టాన మందిరాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. భారతదేశంలోని హరిద్వార్, రుషికేశ్, కాశీ, శివగిరి, యాదగిరి, గుజరాత్ తదితర ప్రాంతాల నుంచి 150మందికి పైగా పీఠాధిపతులు, మఠాధిపతులు హాజరవుతున్నారన్నారు. ఆదిశంకరా చార్యుల జయంతి రోజున ఈ జ్ఞానమందిరం ప్రారంభించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు హాజరై సత్పురుషుల సూచనలు, సలహాలు విని తరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. భారతదేశం వ్యాప్తంగా అనేకమంది పీఠాధిపతులు, మఠాధిపతుల రాకతో ఈ సత్యానంద ఆశ్రమం పునీతం కానున్నదని ఈ సందర్భంగా పలువురు తెలియ జేశారు. పురుషోత్తమ తీర్థస్వామి, శ్రీ రామకృష్ణ పరమహంస, మురళీకృష్ణ, పరమేశ్వరి మాతాజీ, ఆశ్రమ కార్యదర్శి పి. నాగేశ్వరరావు, ఉన్నారు.

## రైలు లో నుంచి జారిపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట ఏప్రిల్ 28(ప్రభాతవార్త) :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కొడవలూరు రైల్వేస్టేషన్ స్టేషన్ సమీపంలో సుమారు 30-35 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి సోమవారం రైలు నుండి జారీ పడి మరణించారని జీఆర్పి పోలీస్ లు తెలిపారు. మృతుడి వద్ద బెంగాల్ లోని న్యూ జలపాయిగురి నుండి చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్ కు రైలు టికెట్ ఉందన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## అవమానకరంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించి ఎంపీటీసీగా ఉన్న తనపై బీసీ సంఘానికి చెందిన పలువురు నాలుక కోస్తామంటూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారని, అటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీటీసీ సభ్యులు నాగరాజు సోమవారం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా గౌరవంగా బతుకుతున్న తనపై కొంతమంది బీసీ నాయకులు ప్రతిపక్ష వైసీపీ పార్టీ ప్రోత్సాహంతో తనను అవమానించే విధంగా అవాకులు, చవాకులు మాట్లాడారని, ఇది తనకెంతో మానసిక సంక్షోభానికి గురి చేసిందన్నారు. ఈ విధమైన తీవ్ర ఆరోపణలు చేసిన బీసీ నాయకులపై తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శివప్రసాద్ ఆచారి, బీసీ సెల్ అధ్యక్షులు పన్నెం శివకృష్ణ, టీడీపీ నేతలు బెల్లంకొండ విజయకుమార్, నాటకరాణి వెంకట్, గోవిందు, టవి కుమార్, శివకుమార్, శివయ్య, మాజీ సర్పంచ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ప్రజా వేదికలో అర్జీలు - తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మండలంలో ప్రజా సమస్యల పట్ల ముందంజలో ఉంటామని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తెలియజేసి పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. మండల ప్రజలు రేషన్ కార్డులు పట్ల ఈ కేవైసీ చేసుకోవాలి, తద్వారా ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందడం జరుగుతుంది. మండల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని కాపాడుకోవాలని ఆమె తెలియజేశారు.

## టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన మాజీ మంత్రి



**విడవలూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మండలం అన్నారెడ్డి పాలెం గ్రామంలో ఉంటున్న టిడిపి పార్టీ నాయకులు తాత నాగేశ్వరావును మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి రాష్ట్ర కార్యదర్శి సత్య వోలు సత్యం రెడ్డి, కోడూరు శ్రీనివాసులు రెడ్డి, బొమ్మి సురేంద్ర, అన్నం దయాకర్ గౌడ్, ములుకూరు రవికుమార్ రెడ్డి, పాముల రమణయ్య, పాశం శ్రీహరి రెడ్డి, చలంచెర్ల కామేశ్వరమ్మ, భవాని, అయ్యప్ప, మోహన్, సురేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు చేస్తు తహసిల్దారుపై జెసికి ఫిర్యాదు

**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** కలువాయి తహసిల్దారు శ్యామ్ సుందర్‌రాజుపై అవినీతి ఆరోపణలు చేస్తు సోమవారం కలువాయి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పెరంకొండ మనోహర్ ప్రజా విజ్ఞప్తుల కేంద్రంలో జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తు వినతి పత్రం అందజేశారు. మండలంలోని కలువాయితోపాటు పలు గ్రామాలలో పొలాలు,స్థలాలతోపాటు ప్రజా సమస్యలపై నిర్లక్ష్య దోరణి వ్యవహరిస్తున్నారంటు జనసేన నాయకులు జాయింట్ కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కున్నారు.

## ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోలు, వీడియోలు తీయాలి

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



**కావలి, ఏప్రిల్28 ప్రభాతవార్త :** జ్ఞాపకాలను తమ కెమెరాలతో బంధించి పదికాలాలపాటు పదిలంగా ఉండేలా చేసేవారు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కొనియాడారు. కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి, సన్నెబోయిన నారాయణ కళ్యాణమండపంలో ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వస్తున్న ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని పెంచుకుని ఆకర్షణీయంగా ఫోటోలు, వీడియోలు తీసేవిధంగా ప్రావీణ్యత సంపాదించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అసోసియేషన్‌కు అవసరమైన భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ఒక నెలలో చూపుతానని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకతీతంగా కలిసిమెలిసి ఉండాలని ఫోటోగ్రాఫర్లకు, వీడియోగ్రాఫర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి డీఎస్పీ పి.శ్రీధర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సునందరావు, డాక్టర్ మంచిగంటి రామస్వామి సూపర్‌స్పెషాలిటి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ రామస్వామి, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మాజీ ఎఎంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు కావలి ఎమ్మెల్యే దగుమాటిని ఘనస్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ప్రసాద్, ఉపాధ్యక్షుడు వి.హనోక్, కార్యదర్శి సిహెచ్.మధుబాబు, జాయింట్ కార్యదర్శులు వై.మాల్యాద్రి, చంద్ర, ట్రెజరర్లు పి.మల్లిక్, వి.సుధీర్‌లు ఎంపికయ్యారు. వీరితోపాటు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా అసోసియేషన్ సభ్యులకు ఐడెంటిటీ కార్డులను పంపిణి చేశారు. వాహన ప్రమాదసమయంలో ఇబ్బందులు తలెత్తకుండా దాతలు అందచేసిన హెల్మెట్లను వారికి అందచేశారు. ఈ అసోసియేషన్ సభ్యుల కుటుంబాలలో పదవతరగతి, ఇంటర్మీడియట్‌లలో అత్యుత్తమ మార్కులు సాధించినవారికి మెమెంటోలు, గిఫ్ట్‌లు ఎమ్మెల్యే అందచేశారు.

## సమస్యలను పరిష్కరిస్తాం - తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొన్నారు. అడంగల్,ఆధార్ కార్డులు సంబంధించి అర్జీలు అందజేశారు. పూర్తిస్థాయిలో అర్జునులను పరిశీలన చేసి పరిశీలన చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సునీల్ రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## మాజీ ఎపిఎన్‌జిఒను కలిసిన వైఎస్ఆర్ టిఎ రాష్ట్రకార్యదర్శి



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్‌జిఒ మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిని సోమవారం నెల్లూరులోని జడ్పీ చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎ రాష్ట్ర కార్యదర్శి మెటుకూరు సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. జడ్పీఛైర్మెన్ ఆనం అరుణమ్మ, సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మెన్ ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాపులో చోరికి పాలుపడ్డ దుండగులు



మనుబోలు ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మనుబోలు మండలంలోని మదమనూరు గ్రామంలోని వైన్ షాప్‌లో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వాచ్‌మెన్‌ను కత్తితో బెదిరించి తాళాలు పగలగొట్టి చోరికి పాలుపడ్డారు. అనంతరం వాచ్‌మెన్‌ని కిడ్నాప్ చేసి కొంతదూరం తీసుకొని వెళ్ళి అక్కంపేట వద్ద వదలి వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న మనుబోలు ఎస్ఐ శివరాకేష్ సంఘ టనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవాం :** ఈ వేసవిలో విద్యార్థులు బయట తిరగకుండా గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పి. రంగారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, ప్రతి రోజు వచ్చి వాటిని చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు గ్రంథాలయాల్లో అనేకమంది మహనీయుల జీవిత చరిత్రలతో పాటు చరిత్ర పుస్తకాలు ఉంటాయని, ప్రతి విద్యార్థి ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు గ్రంథాలయానికి సంబంధించి పలు విషయాలను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పుస్తక పఠనం చేయడం ద్వారా విద్యార్థులకు మేదస్సు మరింత ద్విగునీకృతం అవుతుందన్నారు. సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్. వెంకట సుబ్బారావు, ఏ. సుబ్బారావు, తదితరులు పలు సూచనలు చేశారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫాం అందజేత



**ఉదయగిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 26 మంది ఆశా కార్యకర్తలకు రెండు జతల యూనిఫాంలను గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎం.శివ కల్పన, వినీత సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీరు విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా యూనిఫాంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అదే విధంగా గర్భవతులను, బాలింతలను హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లే సమయంలో యూనిఫామ్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్యాధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య, సీహెచ్ఓ సీమెచ్ శివకుమారి, ఆశా నోడల్ ఆఫీసర్, టి.అంకమ్మ, పర్యవేక్షకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ అగ్నిమాపక దళం

### - గతేడాది 157 అత్యవసర పరిస్థితుల్లో కీలక సేవలు!

### - వీడ్కోలు వేడుకతో జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాల ముగింపు



**ముత్తుకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సోమవారం వీడ్కోలు వేడుకతో జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాలను ముగించింది. ఉద్యోగుల కోసం వివిధ అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలు, పోటీలను నిర్వహించింది. వేడుక సందర్భంగా ఎస్ఈఐఎల్ అగ్నిమాపక దళం వివిధ అగ్నిమాపక మాక్‌డ్రిల్‌లతో దాని సంసిద్ధతను ప్రదర్శించింది. తద్వార కంపెనీతో పాటు సమాజానికి అత్యవసర సేవలు అందించడంలో తన నిబద్ధతను చాటింది. ఎస్ఈఐఎల్అగ్నిమాపక దళం.. గత సంవత్సరంలో 157 వైద్య మరియు అగ్నిమాపక అత్యవసర పరిస్థితులలో ముత్తుకూరు, టీపీ గూడూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో తన సేవలు అందించింది. కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది ఎస్ఈఐఎల్ అగ్నిమాపక దళం యొక్క అచంచలమైన అంకితభావానికి హృదయపూర్వక ప్రశంసలను వ్యక్తం చేశారు. సమాజానికి అత్యవసర సేవలను అందించడంలో వారి నిబద్ధత నిజంగా ప్రశంసనీయం అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) హెడ్ సునీల్ కుమార్ గుప్తా మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో సమాజానికి మద్దతు ఇవ్వడంలో ఎస్ఈఐఎల్ అగ్నిమాపక దళం ముందు వరుసలో ఉందని, ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తుందని ప్రశంసించారు. గత సంవత్సరంలో 157 వైద్య మరియు అగ్నిమాపక అత్యవసర పరిస్థితులలో (7 అగ్ని ప్రమాద కాల్స్, 13 ప్రసవ సంబంధిత కాల్స్, 17 రోడ్డు ప్రమాద కాల్స్, 120 ఇతర తీవ్రమైన అత్యవసర కాల్స్) ఎస్ఈఐఎల్ అగ్నిమాపక దళం స్పందించి అమూల్యమైన ప్రాణాలను, విలువైన ఆస్తులను కాపాడడంలో సహాయ పడిందని చెప్పారు. వివిధ పోటీల విజేతలకు ఆయన అవార్డులు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడిలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - కృష్ణపట్నం విద్యార్థులు అభినందించిన టిడిపి స్థానిక నాయకులు రాగాల శివకృష్ణ



**: ముత్తుకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్నిట్లో ముందుందని టిడిపి స్థానిక నాయకులు రాగాల శివకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పది పరీక్షా ఫలితాల్లో కృష్ణపట్నం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కె. సంజన, యజ్ఞ తేజ, జీవ శ్రీ, హర్షిత్, సుష్మిత, కిత్నమయి, ధరణి, సిరి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ మాట్లాడుతూ విద్యా శాఖ అభివృద్ధి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మంచి భవిష్యత్తుకు మంత్రి నారా లోకేష్ నాంది పలుకుతున్నారని, విద్యా శాఖలో మరెన్నో మార్పులతో అభివృద్ధి చేయనున్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సరళ, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ వావిళ్ళ వెంకటరమణయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అభినందించారు.

## వీధి దీపాలకు మరమ్మత్తులు



**కందుకూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధి లైట్లకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మత్తులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## పెంచలకోన దేవస్థానం బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఏర్పాటు



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్28(ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం బ్రహ్మోత్సవాల సేవా కమిటీని నియమిస్తూ సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ కె. రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానంకు రెగ్యులర్ కమిటీ లేకపోవడంతో మే నేల 8 నుండి 14వ తేది వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ఈ సేవా కమిటీని 14 మందితో నియమించారు. ఇందులో చెన్ను తిరిపాల్ రెడ్డి, రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హజరత్ నాయుడు,తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహా రావు, పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు వున్నారు. వీరిలో కమిటీకి చెన్ను తిరిపాల్ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

## ఆత్మకూరులో డొక్కాసీతమ్మ చలివేంద్రం ప్రారంభం



**ఆత్మకూరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం డొక్కా సీత మ్మ చలివేంద్రాన్ని ప్రారంభించారు. డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఆత్మకూ రులో ని బైపాస్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో జనసేన పార్టీన ఆయకులు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, జమీర్, కృష్ణారెడ్డి, రవి, సురేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రారంభించడం హర్షణీయమని, వరదల వలన ఇబ్బందులకు గురయ్యే గ్రామల పేదలకు ఎంతో సహాయం చశామని, వచ్చిన వారికి కాదనకుండా అన్నంపెట్టిన మంచి మనసున్న వ్యక్తి డొక్కా సీతమ్మ అని కొనియాడారు. రాబోయే రోజుల్లో టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ పేరుతో అనేక సేవా కార్యక్రమాలను చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షుడు , జనసేన పార్టీ సంగం మండల సీనియర్ నాయకులు దాడి భానుకిరణ్, మర్రిపాడు మండల ఇన్‌చార్జ్ ప్రమీల, ఏఎస్‌పేట మండల ఇన్‌చార్జ్ అక్బర్‌బాషా, ఆత్మకూరు టౌన్ నాయకులు వంశీకృష్ణ , ఆత్మకూరు రూరల్ నాయకులు వెంకటేష్, నెల్లూరుజిల్లా నాయకులు పవన్, చేజర్ల, మండల నాయకులు ప్రసాద్, అనంతసాగరం మండల జనసేనపార్టీ ఇన్‌చార్జ్ ఉదయగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షకు అన్నివిధాలుగా ఏర్పాట్లు సన్నద్ధం



**కావలిరూరల్, ఏప్రిల్28 ప్రభాతవార్త** : నేడు జరగబోయే పాలీసెట్ పరీక్షలకు అన్ని విధాలుగా ఏర్పాట్లు సన్నద్ధం చేసినట్లు కావలి, రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, కావలి పాలీసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్‌ప్రియ సోమవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలీసెట్ పరీక్షలకు మొత్తం హాజరయ్యే విద్యార్థులలో 297 మంది కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోను, 299 మంది కావలి, రుద్రకోట గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షరాసే వీలు కల్పించినట్లు తెలియచేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షాకేంద్రంలోకి ఉదయం 10 గంటల నుండి హాల్‌టికెట్టుతో లోపలికి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షాసమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అని తెలియచేశారు. పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించరని, కావున అభ్యర్థులందరూ కేటాయించిన సెంటర్‌కు ముందుగా చేరుకుని పాలీసెట్ పరీక్షను నిరాటంకంగా కొనసాగించి దిగ్విజయంగా పూర్తిచేయాలని కోరారు. జిల్లా అధికారులు, కావలి డివిజన్ అధికారుల ఆదేశానుసారం రెవిన్యూ, మున్సిపల్, పోలీసు, ఆర్టీసి, హెల్త్ తదితర శాఖల సమన్వయంతో నేడు పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలియచేశారు.

## వేసవికాల విపత్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## రెడ్‌క్రాస్ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ



**కావలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** వేసవికాల విపత్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కావలి ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం కావలి ఆర్డీఓ కార్యాలయంలో కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆర్డీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండలో తిరుగకూడదన్నారు. తలపై టోపీ, లేదా తువ్వాలు ధరించి బయటకు రావాలన్నారు. వడదెబ్బపై అవగాహన కల్పించేందుకు రెడ్‌క్రాస్‌ద్వారా దృశ్య, శ్రవణ, వాట్సాప్ క్లిప్పింగ్‌లు ప్రత్యేకంగా తయారుచేసి అన్ని గ్రూపులకు పంపుతున్నామన్నారు. మే నెలలో తుఫానులు, అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీఓ తెలిపారు. రెడ్‌క్రాస్ ద్వారా ఇప్పటికే ఆర్టీసీ బస్టాండ్‌లో ఒక చలివేంద్రం నిర్వహిస్తున్నామని, వివిధ పనులపై ఆర్డీఓ కార్యాలయానికి వచ్చేవారికోసం ఈ రోజు మరో చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా మజ్జిగను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర బెజవాద రవికుమార్, ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్, వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒరుగంటి వెంకటేశ్వర్లు, బీద లక్ష్మీనంద, నల్లిపోగు ప్రణీత్, బెజవాడ ప్రసన్నకుమార్, డాక్టర్ రమ్య, కల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మధుసూధన్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్‌యస్‌యస్ రాష్ట్రనేతలు



**కావలి, ఏప్రిల్28 ప్రభాతార్త :** కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లి పహల్గామ్‌వద్ద తీవ్రవాదుల కిరాతకానికి ప్రాణాలు కోల్పోయిన మధుసూధన్ కుటుంబాన్ని ఆర్‌యస్‌యస్ రాష్ట్ర నేతలు పరామర్శించారు. కుటుం బానికి ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు. సోమవారం కావలి ఆనాలవారి వీధిలో నివసి స్తున్న మధుసూధన్ కుటుంబ నివాసానికి ఆర్‌యస్‌యస్ రాష్ట్రనేతలు వెళ్లి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మృతునిభార్య పద్మావతి జరిగిన విషయాన్ని వారిముందు ఉంచారు. కాశ్మీర్‌లో జరిగిన సంఘటన తన కుటుంబానికి తీవ్ర నష్టం కలిగించిందని ఆమె వాపోయారు. మతం పేరుతో మారణహోమం చేయడం క్షమించరాని నేరమన్నారు. కాశ్మీర్‌లోని స్థానిక వ్యాపారులు కొందరు తప్పుదోవ పట్టించారని ఆమె వారికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ చర్యలకారణంగా శాంతి ఏర్పడి పర్యాటకులు వెళుతున్నారని ఆమె చెప్పారు. ఉగ్రవాదులు దారుణంగా ప్రవర్తించి కాల్పులు జరిపారని మధుసూధన్ భార్య ఆవేదన వ్యక్తం చేశారు. మధుసూధన్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఆర్‌యస్‌యస్ రాష్ట్ర అధ్యక్షులు హరికుమార్‌రెడ్డి, ఆర్‌యస్‌యస్ రాష్ట్ర ప్రచార ప్రముఖులు భయ్యా వాసు, జిల్లా అధ్యక్షులు పల్నాటి రామదండు, జిల్లా ప్రజాసంబంధ ప్రముఖ్ బాలు సుబ్బారావు, స్థానిక ఆర్‌యస్‌యస్ నేతలు మురళి, నగేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీగోడను ఢీకొన్న కారు - 5 మందికి గాయాలు



**మర్రిపాడు,ఏప్రిల్28,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నందవరం చెరువు కట్టవద్ద నెల్లూరు -ముంబాయి జాతీయ రహదారిపై ప్రమాదం చోటు చేసుకుంది. నెల్లూరు వైపునుండి బద్వేల్ వైపుకు వెళుతూ ఓ కారు అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న వాటర్ ట్యాంక్ ప్రహరీగోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 5మందికి గాయాలైనాయి. కారు నుజ్జు నుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న మర్రి పాడు ఎస్ఐ శ్రీనివాసరావ్ ఆయన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ప్రమాద సమయంలో వాటర్‌ట్యాంక్ పక్కను ఉన్న వాటర్ ప్లాంట్ వద్ద ఎప్పుడూ రద్దీగా ఉండే జనం ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పదోతరగతి ఫలితాలపై విద్యార్థులకు అభినందనలు



**చేజర్ల ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని 2024 -25 పరీక్షా ఫలితా లలో లుంబిని ఇంగ్లీషు మీడియం ప్రవేటు విద్యాలయం పాఠశాల విద్యార్థులు విజయదు ందుభి మ్రోగించడంతో సోమవారం విద్యార్థులను యాజమాన్యం అభినందించారు. జిల్లా స్థాయిలో లుంబిని పాఠశాల విద్యా ర్థిని షేక్ అఫ్రీన్ తాజ్ 596 సాధించి జిల్లాలో తృతీయ స్థానం కైవశం చేసుకుంది. లుంబిని పాఠశాల విద్యార్థులు 550కి పైగా 40 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థి ని, విద్యార్థులను అందుకు కారణమైన పాఠశాల ఉపాధ్యాయులను తల్లిదండ్రులు,లుంబిని కరస్పాండెంట్ బి. రమేష్,బి.రామయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం



**నెల్లూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** స్థానిక స్టోన్ హోస్పేట నందుగల జిల్లా కేంద్ర గ్రంథాలయము నందు నేడు వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభించడం జరిగింది. ప్రజాసైన్స్ వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్ జిల్లా కేంద్ర గ్రంథాలయం డిప్యూటీ లైబ్రేరియన్ ప్రసాద్ ఈ శిబిరాన్ని సంయు క్తంగా ప్రారంభించడం జరిగింది వివిధ పాఠశాలలకు చెందిన వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. నెల్లూరు పట్టణ అధ్యక్షులు సతీష్ కుమార్ ఈ శిబిరంలో విద్యార్థులకు నేర్పించే అంశాలను వివరించడం జరిగింది తదుపరి పేరులో పలు ప్రశ్నలు నేర్పించడం జరిగింది తదుపరి సుబ్బారావు బి పాజిటివ్ ఇన్నోవేటివ్ క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, సిబ్బంది,జితేంద్ర, కృష్ణయ్య పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## అడవిలోనే ప్రాణులు కాదు మనుషులు కూడా ప్రాణులే




**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** సత్యసాయి కెనాల్‌కు అటవీ అనుమతులు తెప్పించాలని తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్ కు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. సోమశిల కండలేరు డ్యాములు కంటే రాపూర్ మండల గ్రామాలు ఎత్తులో ఉన్నాయి. రాపూర్‌తో పాటు తొమ్మిది గ్రామాలకు నీటి సౌకర్యం లేదు. సోమశిల నుండి రాపూర్ పెద్ద చెరువుకు నీరందించడం కోసం పుట్టపర్తి సాయిబాబా ట్రస్ట్ నుండి 350 కోట్లు నిధులు ఇచ్చారు. గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించేలా 70 శాతం కెనాలను తవ్వారు. తెగచర్ల వద్ద వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉన్నందున అనుమతులు లేక కెనాల్ నిర్మాణం ఆగిపోయింది. కెనాల్ తవ్వితే వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరగలేవని అటవీశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంది. ఈ అభయారణ్యంలో కాలువ నిర్మించి దానిపై పదుల సంఖ్యలో వంతెనలు నిర్మిస్తే జంతువుల తిరిగేందుకు స్వేచ్ఛ ఉంటుంది. వన్యప్రాణులు లాగానే మనుషులు కూడా ప్రాణులే కాబట్టి మానవతా దృక్పథంతో పదివేల మందికి నీటి సౌకర్యం అందేలా చర్యలు తీసుకోవాలి. కెనాల్ నిర్మించి వంతెనలు నిర్మిస్తే జంతువులతో పాటు ప్రజలు కూడా అభివృద్ధి పథంలోకి వస్తారని స్పెషల్ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి కావటి శిరీష, కళ్ళు భాస్కర్, నారాయణరావులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం విద్యార్థికి ఎంతో ప్రయోజనం



**వింజమూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** పుస్తక పఠనం వలన విద్యార్థికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. సోమవారం గ్రంధాలయ వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం సందర్భంగా పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి నుండి పుస్తక పఠనం అలవాటు కావాలని అది ఎంతో మంచి అలవాటుగా ఉంటుందన్నారు. పుస్తక పఠనం అనేది విజ్ఞాన సర్వస్వము అందులోనే ఉంటుందన్నారు. కాబట్టి విద్యార్థులు పాఠ్యాంశాలను తప్పనిసరిగా పుస్తకాన్ని చదివి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం మెటీరియల్‌తో మాత్రమే విజ్ఞానం అందిరాదని ఆయన తెలిపారు. బుక్ రీడింగ్ ఇస్ ద బెస్ట్ పాలసీ అన్న విధంగా పుస్తక పఠనం చాలా గొప్పది అన్నారు. కాబట్టి విద్యార్థులు ఎప్పుడూ పాఠ్యాంశాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కావలి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




**కావలి, ఏప్రిల్28 ప్రభాతవార్త :** కావలి బార్ అసోసియేషన్ నూతన కార్యకవర్గాన్ని ప్రకటించారు. ఇటీవల జరిగిన ఏకగ్రీవ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొమరా చక్రపాణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా వై.అరుణకుమార్ ,ప్రధానకార్యదర్శిగా ఎన్.రిషి కుమార్, జాయింట్ కార్యదర్శిగా ఎం.సూర్య నారాయణ, ట్రెజరర్‌గా ఎస్.కె.నాయబ్‌రసూల్, లైబ్రరీ కార్యదర్శిగా జిఆర్‌కె శర్మలు ఎంపికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా అభిసాగర్, జయలక్ష్మిలు ఎంపికయ్యారు. బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు కొమరా చక్రపాణి మాట్లాడుతూ న్యాయవాదులకు తనపై ఉన్న నమ్మకంతో ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా బార్ అసోసియేషన్‌కు వన్నె తెస్తానన్నారు. ఇప్పటికి తాను మూడవసారి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంపిక అవడంపట్ల న్యాయవాదులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భూములకు హద్దులు చూపించాలని వినతి



**చేజర్ల ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఓబులాయపల్లి గ్రామానికి చెందిన దళితులకు సంబందించి 7 వ విడత భూ పంపీణిలో భూములు పంపీణి చేశారు గాని హద్దులు చూపించలేదని సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినంలో తహసిల్దారు మురళీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 50 ఏకరాల భూమిని 70 మంది లబ్దిదారులకు పంపీణి చేయడం జరిగిందని అన్నారు. హద్దులు చూపించకపోవడంతో సాగు చేసుకోలేకపోతున్నామని గతంలో ఎన్నో సార్లు హద్దులు చూపించాలని రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేశామని పట్టించుకోలేదని వినతిలో తెలిపారు. స్పందించిన తహసిల్దారు హద్దులు చూపించి తమ భూమిని కేటాయిస్తామని మహిళలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు కుంకు బాలయ్యనాయుడు, మహిళలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు స్వీకరించిన పోలీసు అధికారులు



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** జిల్లా యస్‌పి జి.కృష్ణ కాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి పోలీస్ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికిమొత్తం 115 ఫిర్యాదులు అందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇందుకూరు పేటకు ఓ మహిళ మరొక ఆరు మందిని, అదే ప్రాంతానికి చెందిన పెనుబర్తి సురేష్ అతని భార్య ఓ బ్లడ్ బ్యాంక్ నందు విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పి, ఓ హాస్పిటల్లో కంప్యూటర్ ఆపరేటర్, సూపర్వైజర్, నర్స్, అసిస్టెంట్లుగా ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి, మా అందరి వద్ద కలిపి 13 లక్షలు నగదు తీసుకున్నారని, ఏడాది నుండి ఉద్యోగం ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. వేదాయపాలెం పరిధికి చెందిన వ్యక్తిని, పోలీస్ కాలనీకి చెందిన నాగరాజు అనే అతను కొత్తూరు ఎన్జీవో కాలనీలో రెండు ప్లాట్లు ఇప్పిస్తానని నాలుగు లక్షలు తీసుకొని నకిలీ ఆస్తి పత్రాలు సృష్టించి మాకు ఇచ్చాడని, మమ్మల్ని మోసం చేసిన నాగరాజు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళ క్రెడిట్ కార్డును గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేసి రూ. 70వేలు నగదు కాజేసారని, సైబర్ మోసం జరిగిందని విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి గిరిధర్, మహిళా స్టేషన్ డిఎస్పి చెంచు రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి 2 సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువనేత మాలేపాటి భాను జన్మదినం సందర్భంగా

## ఉచిత మెగా కంటి వైద్యశిబిరం



**దగదర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువనేత మాలేపాటి భానుచందర్ జన్మదినం సందర్భంగా సోమవారం దగదర్తి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ ఎల్‌వి ప్రసాద్ కంటి హాస్పిటల్, నెల్లూరు వారి సౌజన్యంతో మెగా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాలేపాటి రవీంద్ర నాయుడు, మాలేపాటి సుబ్బానాయుడు రిబ్బన్ కట్ చేసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అత్యధిక సంఖ్యలో పాల్గొనటువంటి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు, శస్త్ర చికిత్స అవసరమైన వారికి చేయిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన జన్మదిన సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు చాలా సంతోషంగా ఉందని మాలేపాటి భానుచందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల నాయకులు దగదర్తి మండలంలోని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఎంతో ప్రయోజనం



**వింజమూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయం వలన ఎంతో ప్రయోజనం ఆరోగ్యాన్ని పొందవచ్చు అని ప్రకృతి వ్యవసాయ డివిజనల్ అంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ప్రకృతి వ్యవసాయంపై ప్రదర్శన అమ్మకం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట తన స్వతహాగా పండించిన కూరగాయాలను ప్రదర్శనగా ఉంచారు .ఆ వచ్చిన ప్రజలకు ప్రకృతి వ్యవసాయం వలన పండించిన పంటలు మేలైనవిగా ఉంటాయని నాణ్యమైన పంట అని ఆరోగ్యానికి ఎంతో మేలుగా ఉంటుందని తెలిపారు. ధర కూడా మార్కెట్ కంటే కొంచెం తక్కువగానే ఉందని తెలిపారు. రసాయనిక ఎరువులు ఏ మాత్రం వాడకుండా కేవలం జీవామృతం ఘనామృతం ద్రవామృతం కషాయాలను మాత్రమే ఉపయోగించి పండించిన పంట అని తెలిపారు. తమ సొంత పొలాలలో కేవలం 20 సెంట్లు భూమిలో ఆకు కూరలు కూరగాయలను పండిస్తున్నామని వీటి వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వారు తెలిపారు. ఇలాంటి పదార్థాలు తీసుకోవడం వల్ల అనారోగ్యానికి దూరంగా ఉండగలుగుతామన్నారు. ఈ కార్యక్రమం ప్రతి సోమవారం వింజమూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రదర్శిస్తామని తెలిపారు. మండలంలో వింజమూరులో నాలుగో సచివాలయం ఊటుకూరు నందిగుంట, బుక్కాపురం, కాటేపల్లి ఆర్‌బీకే పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు కుమారి, స్వప్న, వేదవతి, అనూష, మాల్యాద్రి, యూనిట్ ఇన్‌ఛార్జీలు, వెంకటరావు, మహేంద్రలు, వినియోగదారులు ఉన్నారు.

## నీటి తీరువా శిస్తు చెల్లించాలి



**వింజమూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని వింజమూరు రావిపాడు, చంద్రపడియ, చెరువులకు సంబంధించిన ఆయకట్టుదారులు నీటి తీరువపన్ను చెల్లించాలని తహశీల్దార్ ఎస్‌డీ హమీద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఛాంబర్‌లో వీఆర్వోల సమావేశాలు నిర్వహించారు. మాట్లాడు తూ ఈ మూడు గ్రామాల చెరువులకు సంబంధించిన నీటి తీరువా శిస్తు 1,18,000 గా ఉందని వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. వీఆర్వోలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి శిస్తు వసూళ్లు అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీలైనంత త్వరగా ఈ కార్యక్రమాన్ని ముగించాలని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం వేసవి తాపం ఎక్కువగా ఉన్నందున ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఉందన్నారు. వృద్దులు చిన్నారులు అనారోగ్యంగా ఉన్నవారు తదితరులు ఉదయం 9గంటల తర్వాత సాయంత్రం 5గంటల వరకు బయటకు రాకుండా ఉండడం క్షేమంగా ఉంటుందన్నారు. అసలే మండుతున్న ఎండలు ఈ ఎండలకు వడదెబ్బ లాంటివి ఏర్పడతాయని ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఉంటాయన్నారు. కావున ప్రజలు చాలా జాగ్రత్తగా ఉంటూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. అదేవిధంగా రైతులు నోషనల్ ఖాతాలను వెంటనే మార్పు చేయించుకోవాలని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇబ్బందులకు గురి కాకుండా ఇప్పుడే జాగ్రత్త పడాలని తెలియజేశారు. వీఆర్వోలు మల్లిఖార్జున, రవితేజ, రమణయ్య, శిరీష, కే.రమణయ్య, బాబురావు, నరసింహారెడ్డి, మీరావలి, ఆర్ఐ ఇమ్రాన్ ఖాన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భూసార పరీక్షల పై అవగాహన కార్యక్రమం



**అల్లూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** రైతులకు భూసార పరీక్షల పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట ఆర్బికే కేంద్రం నందు కావలి డివిజన్ వ్యవసాయ అధికారి నాగరాజు అల్లూరు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని తద్వారా భూమిలో లోపాలను గుర్తించవచ్చని పంట మార్పిడి పై రైతులు దృష్టి కేంద్రీకరించాలని తద్వారా భూములు సారవంతం అవుతాయని సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేస్తున్నామని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## కోడి పందేం రాయుళ్లు పై పోలీసులు దాడి



**అల్లూరు,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పురిని గ్రామ సమీపంలోని పైడేరు కాలు గట్టుపై కోడిపందాలు జరుగుతున్నాయని సమాచారం తెలిసిన వెంటనే అల్లూరు ఎస్సై కిషోర్ బాబు తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని కోడి పందాలు స్థావరంపై రైడ్‌చేసి ఐదుమంది వ్యక్తులను వారి వద్దనుండి 3200నగదును ఒక కోడిపుంజు ఐదు మోటర్ సైకిల్ ను స్వాధీన పరుచుకొని వారిపై ఏపీ గ్యాంబ్లింగ్ యాక్ట్ మేరకు కేసు నమోదు చేశారు

## బిఎంఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచిత వడుగుల శిబిరం



**బిట్రగుంట ఏప్రిల్ 28(ప్రభాతవార్త):** బోగోలు మండలం విశ్వనాధ రావు°ఎట పంచాయతీ లోని ఇబ్రహీం ఒపేట జామియా మసీదు పక్కన ఉన్న ఎంకే ఫంక్షన్ హాల్ లో సోమ వారం నిరుపేద ముస్లిం పిల్లలకు బిఎం ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ దేవ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా గత 18 సంవత్సరాలు నుండి బిఎంఆర్ ట్రస్టు ద్వారా నిరుపేద పిల్లలకి వడుగుల కార్యక్రమం చేస్తూ పేదలకు అనాధలకు అభాగ్యులకు అండగా నిలుస్తూ ఎక్కడైనా అనాథలు మృత్తి చెందిన వారి అంత్యక్రియలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు బిఎంఆర్ ట్రస్టు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల, జర్నలిస్ట్ నవీద్, డాక్టర్ రఫీ, జామియా మసీదు ముత్తవల్లి ఖాసిం, డబ్బీరు శ్రీధర్, అలీం ఖలీల్,అజీమ్ పాల్గొన్నారు.

## ఐదుగురు జూదరులు అరెస్టు

**దగదర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** దగదర్తి పోలీసు వారికి రాబడిన సమాచారం మేకు తిరువీధిపాడు గ్రామంలో పేకాట స్థావరాలపై దగదర్తి ఎస్సై జంపాని కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1930 నగదు స్వాధీనపరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ దగదర్తి మండలంలో పేకాట కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సైబర్ వలలో ఆర్ఎంపి డాక్టర్



**కోవూరు ఏప్రిల్ 28 ప్రభాతవార్త** సైబర్ నేరగాళ్ళ వలలో మరో ఆర్ఎంపి డాక్టర్ పడిన సంఘటన కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కోవూరు మండలం పోతిరెడ్డి పాళెం గ్రామానికి చెందిన టి అంకయ్య కోవూరులో ఆర్ఎంపి డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమేరకు సోమవారం ఆయన గోల్డ్ లోన్ కట్టేందుకు పోన్‌యాప్ ఓపెన్ చేశారు. ఈనేపద్యంలో పోన్ నుండి మొదటిసారి 40000 రెండో సారి 40000 మూడోసారి 20000 పోన్ నుండి కట్ అయ్యాయి దీనికి సంబందించి అంకయ్య పోన్ మేసేజ్ కూడా రావడం జరిగింది. ఈమేరకు అంకయ్య ఎన్ని వాట్సాప్ గ్రూప్‌లో ఉన్నాడో అన్ని వాట్సాప్ గ్రూపులకు ఈ డబ్బులు కట్ అయిన విష యం మేసేజ్ రూపంలో రావడం జరిగింది. వెంటనే తన పోన్ నెంబర్ సైబర్ నేరగాళ్ళు ఉచ్చులో ఉందని గ్రహించిన అంకయ్య వెంటనే మైదీలో సెంటర్‌లో ఉన్న స్టేట్‌బ్యాంకు ఆప్ ఇండియాకు వెళ్ళి కాతాను బ్లాక్ చేసేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోవూరు సిఐ వి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు సైబర్ నేరగాళ్లు పలు మోసాలకు పాలుపడు తున్నారని ఎన్నిసార్లు ప్రజలకు సమా చారం ఇస్తున్నా వారు నిర్లక్ష్యం వహిస్తున్నారనిఅన్నారు. మీకు లోన్ మంజూరు అయింది పిన్ నెంబర్ చెప్పమని మీ అకౌంట్ నెంబర్ చెప్పమని మీ పాన్ నెంబర్ చెప్పమని సైబర్ నేరగాళ్ళు అడగడం యధావిధిగా జరుగుతుందని అన్నారు. మరోసారి మీకు ఓటిపి వచ్చింది ఈ ఓటిపి నెంబర్ చెప్పమని అడుగుతున్నారు. ఇటువంటి చీప్ ట్రిక్స్‌కు ఎవ్వరు చెప్పకుండా జాగ్రత్త ఉండాలని ఈ సందర్భంగా సిఐ పేర్కున్నారు.

